సాక్షి
విశాఖపట్నం
గురువారం ❘ 6 ❘ ఫిబ్రవరి ❘ 2025


ఇవేం పనులు..? 8లో


హయ్యర్ పెన్షన్‌కు గ్రీన్ సిగ్నల్! 8లో


పేదలకు ఒరిగేదేమీ లేదు 8లో

విజిలెన్స్, సీఐడీ దందాగిరి?

అక్రమ కట్టడాలంటూ బిల్డర్లకు ఫోన్లు

బెదిరింపులతో వసూళ్లు.. హడలెత్తుతున్న రియల్టర్లు

ఇప్పటికే ప్లానింగ్ అధికారులు, కూటమి నేతలకు భారీగా సమర్పణ



సాక్షి ప్రతినిధి, విశాఖపట్నం :

నగరంలో కొత్త రకం దందా మొదలైంది. జీవీఎంసీ పరిధిలో చేపడుతున్న నూతన నిర్మాణాల్లో లోపాలున్నాయంటూ బిల్డర్లకు బెదిరింపు కాల్స్ వస్తున్నాయి. ఇది ఏ రాజకీయ పార్టీల నాయకుల నుంచో, స్థానిక గుండాల నుంచో అనుకునేరు.. ఏకంగా విజిలెన్స్, సీఐడీ అధికారుల నుంచేనంట. వాస్తవానికి ఏదైనా ప్రభుత్వ శాఖలో అక్రమాలు జరిగితేనో.. ఫలానా వ్యవహారంలో అవినీతి జరిగిందని విచారణకు ప్రభుత్వం ఆదేశాలిస్తేనో రంగంలోకి దిగాల్సిన విజిలెన్స్, సీఐడీ అధికారులు ఇప్పుడు నేరుగా బిల్డర్లకు ఫోన్లు చేయడం విస్తుగొలుపుతోంది. ఈ కాల్స్‌ని పరిశీలించిన బిల్డర్లు.. ఇవి ఆయా విభాగాలకు చెందిన అధికారుల నుంచి వస్తున్నాయని కూడా రూఢీ చేసుకుంటున్నారు. దీంతో చేసేదేమీ లేక మామూళ్లను సమర్పించుకుంటున్నట్టు తెలుస్తోంది. ఈ కొత్తరకం వసూళ్లతో తమకు కొత్త తలనొప్పులు వచ్చాయని బిల్డర్లు వాపోతున్నారు. ఇప్పటికే భవన నిర్మాణ అనుమతుల కోసం జీవీఎంసీ ప్లానింగ్ అధికారులకు, స్థానిక కూటమి నేతలకు భారీగా సమర్పించుకుంటున్న తాము... ఇప్పుడు కొత్తగా విజిలెన్స్, సీఐడీల పేరుతోనూ సమర్పించుకోవల్సి రావడంతో నిర్మాణ వ్యయం భారీగా పెరిగిపోతోందని వాపోతున్నారు.

వసూళ్ల కోసమేనా..!

వాస్తవానికి జిల్లాలో అక్రమ ఇసుక రవాణా, అడ్డగోలుగా మైనింగ్, రేషన్ బియ్యం, బ్లాక్ ఆయిల్ దందాలు జోరుగా కొనసాగుతున్నాయి. ఈ వ్యవహారంలో ప్రతీ నెలా మామూళ్ల రూపంలో విజిలెన్స్ అధికారులు కూడా దండుకుంటున్నారనే విమర్శలున్నాయి. వీటికితోడు ఇప్పుడు భవన నిర్మాణాలపై కూడా విజిలెన్స్, సీఐడీ పేరుతో దృష్టి సారించడం నగరంలో చర్చనీయాంశమవుతోంది. రిజర్వ్‌డ్ ప్రదేశంలో నిర్మాణాన్ని చేపట్టారంటూ డైమండ్ పార్క్ వద్ద నిర్మిస్తున్న భవనంతో పాటు అనుమతి లేకుండా అదనపు అంతస్తుతో సీతమ్మధారలో నిర్మిస్తున్న ఓ భవనం విషయంలో బిల్డర్లకు నేరుగా విజిలెన్స్, సీఐడీ అధికారుల పేర్లతో ఫోన్లు చేయడం గమనార్హం. ఒకవేళ వారికి ఏవైనా ఫిర్యాదులు వస్తే జీవీఎంసీ అధికారుల నుంచి సమాచారాన్ని తీసుకోవాలి. తదనుగుణంగా వాటిపై విచారణ చేయాలి. అయితే, వారికి ఎటువంటి ఫిర్యాదులు లేవు. ఎక్కడా పేపరు వర్క్ జరగడం లేదు. కానీ నేరుగా బిల్డర్లకు ఫోన్లు చేస్తున్నారు. ఆయా ఫోన్ నెంబర్లను విశ్లేషిస్తే.... ఆయా విభాగాల అధికారులకు చెందినవేనని కూడా రుజువైంది. ఇక చేసేదేమీ లేక వారికి కూడా కొంత మొత్తం సమర్పించుకోవాల్సిన పరిస్థితి ఎదురవుతోంది' అని పేరు చెప్పేందుకు ఇష్టపడని బిల్డర్ వాపోయారు. నిబంధనలకు అనుగుణంగా నిర్మాణాలు జరగడం లేదన్న పేరుతో కేవలం వసూళ్ల కోసమే ఈ ఫోన్లు వస్తున్నాయని బిల్డర్లు వాపోతున్నారు.

అడుగడుగునా అక్రమ కట్టడాలే...!

వాస్తవానికి జీవీఎంసీ పరిధిలో అక్రమ కట్టడాల వేగం పెరుగుతోంది. అనుమతి లేకుండానే అదనపు అంతస్తులను నిర్మించడంతో పాటు ఎటువంటి సెట్ బ్యాక్స్ లేకుండా నిర్మాణాలు జరుగుతున్నాయి. పక్కనున్న గెడ్డలను ఆక్రమించి ఒకరు... ప్రభుత్వ స్థలంలో మరొకరు... ఫుట్ పాత్‌ను ఆక్రమించి మరొకరు ఈ విధంగా ఎవరికి ఇష్టమొచ్చిన రీతిలో వారు యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలను చేపడుతున్నారు. ఈ అక్రమాలను సక్రమం చేసేందుకు జీవీఎంసీలోని పట్టణ ప్రణాళిక విభాగ అధికారులు తమకు తోచిన రీతిలో దండుకుంటున్నారు. ఈ అక్రమ కట్టడాలతో జీవీఎంసీ ఖజానాకు నష్టం వాటిల్లడంతో పాటు సెట్ బ్యాక్స్ లేకుండా నిర్మిస్తుండటంతో ఏదైనా ప్రమాదం జరిగితే భారీ నష్టం వాటిల్లే సూచనలున్నాయి. ఇక కొందరు భవన నిర్మాణదారులు ఏకంగా సెల్లార్‌లో కూడా వాణిజ్య కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. ఇటువంటి వారి నుంచి జీవీఎంసీ అధికారులు మరింత అదనపు మొత్తాన్ని దండుకుంటున్నారు. వీరి దోపిడీకే తాళలేకపోతున్న భవన నిర్మాణదారులకు ఇప్పుడు విజిలెన్స్, సీఐడీ అధికారుల నుంచి ఫోన్లు వస్తుండడంతో బెంబేలెత్తిపోతున్నారు. నగరంలో ప్రారంభమైన ఈ కొత్త దందాపై దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని భవన నిర్మాణదారులు కోరుతున్నారు.

అసంఘటిత రంగ కార్మికులకు 'ఈ-శ్రమ్'తో భద్రత

కలెక్టర్ హరేందిర ప్రసాద్



పోస్టర్‌ను విడుదల చేస్తున్న కలెక్టర్ హరేందిర ప్రసాద్, కార్మిక శాఖ ఉప కమిషనర్ సునీత

మహారాణిపేట: జిల్లాలోని అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక, ఆర్థిక భద్రత కల్పించాలని కలెక్టర్ ఎం.ఎన్.హరేందిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో బుధవారం కార్మిక శాఖాధికారులతో సమన్వయ సమావేశం జరిగింది. ఈ-శ్రమ్ పోర్టల్‌లో ఉమ్మడి విశాఖకు చెందిన 11,55,022 మందిని చేర్పించడం లక్ష్యం కాగా.. ఇప్పటివరకు 5,88,055 మందిని నమోదు చేశామని కార్మిక శాఖ ఉప కమిషనర్ సునీత వివరించారు. మిగిలిన 5,66,967 మంది వివరాలను నిర్ణీత గడువులోగా నమోదు చేయాలని కలెక్టర్ ఆమెను ఆదేశించారు. ఈఎస్‌ఐ, ఈపీఎఫ్ లేని 16 నుంచి 59 ఏళ్ల వయసు వ్యవసాయ, దాని అనుబంధ, చేతి వృత్తుల వారు, సేవా రంగంలో పని చేసే వారు, హమాలీలు, ఆశ వర్కర్లు, మత్స్యకారులు, పాల వ్యాపారులు, భవన నిర్మాణ రంగ కార్మికులు, స్వయం ఉపాధి పొందే వారు, కొరియర్ బాయ్స్, ఉపాధి హామీ కూలీలు, వలస కార్మికులు, తోపుడు బండి వర్తకులు తదితరులు ఈ-శ్రమ్‌లో నమోదు కావాలని సూచించారు. గ్రామ, వార్డు సచివాలయాలు, మీ సేవా కేంద్రాలు, కామన్ సర్వీస్ సెంటర్లు, పోస్టాఫీసులు, స్మార్ట్ ఫోన్ ద్వారా రిజిస్టర్ చేసుకోవచ్చన్నారు. ఈ-శ్రమ్‌లో చేరడం వల్ల కార్మికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే వివిధ పథకాలు అందుతాయని, ఏదైనా ప్రమాదంలో శాశ్వత అంగవైకల్యం పొందితే రూ.లక్ష, మరణిస్తే రూ.2 లక్షల బీమా వర్తిస్తుందని కార్మిక శాఖ ఉప కమిషనర్ సునీత తెలిపారు.

వెట్టిచాకిరి నిర్మూలనకు కృషి చేయాలి

జిల్లాలో వెట్టిచాకిరి నిర్మూలనకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో కార్మిక శాఖకు చెల్లించాల్సిన బిల్డింగ్ సెస్ చార్జీలపై కలెక్టర్ సమీక్షించారు. మానవ అక్రమ రవాణా, వెట్టచాకిరికి పాల్పడే వారికి కఠిన శిక్షలు ఉంటాయన్నారు. ఈ-శ్రమ్, వెట్టిచాకిరి నిర్మూలనపై అవగాహన పోస్టర్లను కలెక్టర్, ఇతర అధికారులు, పలు సంస్థల ప్రతినిధులు ఆవిష్కరించారు.



షబ్నమ్‌కు ఈఎన్‌సీ ఆహ్వానం



విశాఖ స్పోర్ట్స్: ఐసీసీ మహిళల అండర్-19 క్రికెట్ వరల్డ్ కప్ భారత్ వరుసగా రెండోసారి అందుకోవడంలో తన వంతు పాత్ర పోషించిన విశాఖ క్రీడాకారిణి షబ్నమ్‌కు తూర్పు నావికాదళం ఆహ్వానం పలికింది. కెరీర్‌లో ఇదో మైలురాయి కాగా.. ఆమె అంకిత భావం, కృషి గొప్ప గౌరవాన్ని తెచ్చిపెట్టిందని.. ఆమె మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించింది. డిఫెన్స్ సివిలియన్ ఉద్యోగులైన ఈశ్వరమ్మ, షకీల్ కుమార్తే షబ్నమ్.

పాఠశాలల అభివృద్ధికి రూ.5.20 కోట్ల విడుదల

అల్లిపురం: గ్రేటర్ విశాఖ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో సిటీస్ పథకంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి నాలుగో విడత నిధులు విడుదలయ్యాయి. ఈ మేరకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్‌కుమార్ రూ.5.20 కోట్ల నిధులు విడుదల చేశారు. జీవీఎస్‌ఎస్‌సీఎల్, ఎండీ అండ్ సీఈవో ఈ నిధులను బ్యాంక్ నుంచి డ్రా చేసుకోవచ్చని సూచించారు.

సింహగిరిపై అన్యమత వాహనం

సింహాచలం: సింహగిరిపైకి యథేచ్ఛగా అన్యమతస్తుల వాహనాలు వస్తున్నా.. సింహాచలం దేవస్థానం అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. సింహగిరికి వెళ్లే టోల్‌గేట్ల వద్ద అన్యమతస్తుల వాహనాలు, అన్యమత ప్రచార వ్యాఖ్యలు ఉన్న వాహనాలకు అనుమతి లేదనే బోర్డులు ఉంటాయి. అయితే సరైన నిఘా లేకపోవడంతోనే ఇలాంటి సంఘటనలు చోటుచేసుకుంటాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సింహగిరికి బుధవారం మధ్యాహ్నం ఒక అన్యమతానికి చెందిన కారు రాగా, దేవస్థానం సిబ్బంది, అధికారులు పట్టించుకోలేదు. ఈ ఘటనను బీజేపీ తీవ్రంగా ఖండించింది. టోల్‌గేట్లు దాటి సింహగిరిపై ఉన్న జోడు భద్రాల వరకు కారు ఎలా వచ్చిందని, దేవస్థానం సిబ్బంది, గార్డులు ఏం చేస్తున్నారని బీజేపీ ధార్మిక సంస్థ రాష్ట్ర కో కన్వీనర్ ఫణీంద్ర ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎంతో పేరు ప్రఖ్యాతలు ఉన్న సింహాచలం దేవస్థానంలో ఇలాంటి సంఘటన చోటుచేసుకోవడం దారుణమన్నారు. హిందువుల మనోభావాలు దెబ్బతినే విధంగా ఉద్యోగులు ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. అధికారులపై చర్యలు తీసుకుని హిందూ మతాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేశారు.



సింహగిరిపై అన్యమతానికి చెందిన కారు

అప్పన్న హుండీ ఆదాయం రూ.2.07 కోట్లు

సింహాచలం : శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి హుండీ ఆదాయం 30 రోజులకు గాను రూ.2,07,32,249 వచ్చినట్టు దేవస్థానం ఈవో వి.త్రినాథరావు తెలిపారు. సింహగిరిపై బుధవారం హుండీల ఆదాయం లెక్కించారు. నగదుతో పాటు 79 గ్రాముల బంగారం, 10.900 కిలోల వెండి లభించినట్టు పేర్కొన్నారు. రోజుకి సరాసరి రూ.6.91 లక్షల ఆదాయం లభించినట్టు తెలిపారు. లెక్కింపులో దేవస్థానం అధికారులు, సిబ్బంది, పలు స్వచ్ఛంద సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

మద్యం దుకాణాల లాటరీ 10కి వాయిదా

విశాఖ సిటీ : గీత కులాలకు ప్రభుత్వం కేటాయించిన మద్యం దుకాణాల లాటరీ ప్రక్రియ వాయిదా పడింది. వాస్తవానికి ఈ నెల 7వ తేదీన లాటరీ నిర్వహించాల్సి ఉండగా.. దాన్ని 10వ తేదీకి మార్చారు. ఈ మేరకు రాష్ట్ర ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ డైరెక్టర్ నిశాంత్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 8వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించే వెసులుబాటు కల్పించారు. 9వ తేదీన పరిశీలన, 10వ తేదీన ఉదయం 9 గంటలకు కలెక్టర్ హరేందిర ప్రసాద్ చేతుల మీదుగా డ్రా ద్వారా దుకాణాలను కేటాయించనున్నారు. విశాఖ జిల్లాలో 14 మద్యం దుకాణాలను గీత కులాలకు కేటాయించారు. జీవీఎంసీ పరిధిలో 11, భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాల్లో మూడు దుకాణాలు ఏర్పాటు చేయనున్నారు. కల్లు గీత కులాలకు జనాభా దామాషా పద్ధతిలో గత నెల 24న లాటరీ ప్రక్రియ ద్వారా 14 మద్యం దుకాణాలను కేటాయించారు. ఇందులో జీవీఎంసీ పరిధిలో గౌడ, యాత కులాలకు ఒక్కోటి, మిగిలిన 9 దుకాణాలు శెట్టిబలిజ కులానికి దక్కాయి. అలాగే ఆనందపురంలో ఒకటి గౌడకు, భీమిలి, పద్మనాభం మండలాల్లో ఒక్కోటి శెట్టిబలిజకు లాటరీ ద్వారా అవకాశం లభించింది.

ఆకట్టుకున్న ఫార్మా అండ్ ల్యాబ్ ఎగ్జిబిషన్

పరవాడ: జేఎన్ ఫార్మాసిటీ క్రీడా మైదానంలో మ్యానుఫ్యాక్చర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైజాగ్ ఫార్మా అండ్ ల్యాబ్ ఎక్స్‌పో ఆకట్టుకుంది. ఇక్కడ ప్రదర్శనకు ఉంచిన రెండు వేల అత్యాధునిక యంత్ర పరికరాలను తిలకించడానికి వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. నక్కపల్లి, పైడిభీమవరం, అచ్యుతాపురం, పరవాడ పారిశ్రామిక వాడల నుంచి అధిక సంఖ్యలో పారిశ్రామిక వేత్తలు, ఉద్యోగులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జేఎన్‌పీసీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జెట్టి సుబ్బారావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ఫార్మా రంగాన్ని ప్రథమ స్థానంలో నిలిపేందుకు వీలుగా ఈ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశామన్నారు. ఎగ్జిబిషన్‌ను విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. డ్రంగ్ కంట్రోల్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్.విజయ్‌కుమార్, డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు ఎం.శ్రీనివాసరావు, ఎస్.కల్యాణి, వి.అభిప్రియా, కె.కల్యాణి, జేఎన్‌పీసీ అసోసియేషన్ ప్రతినిధి శివరామప్రసాద్ పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ బి. వరప్రసాద్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం.77028 77188, ఇ-మెయిల్ ఐడీ: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 8330952080

ఇ.-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత: 1. మెస్సర్స్ యూరోమిన్ పెట్రోకెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్, డైరెక్టర్స్ : శ్రీ గుమ్ముడు వీరు నాయుడు & శ్రీ బగాది రమణ, ఫ్లాట్ నెం.201, ఎస్ఎస్ఎస్ రెసిడెన్సీ, వెటర్నరీ కాలనీ, 80 అడుగుల రోడ్డు, విశాలాక్షి నగర్, విశాఖపట్నం - 530043. 2. మెస్సర్స్ యూరోమిన్ పెట్రోకెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్, డైరెక్టర్స్ : శ్రీ గుమ్ముడు వీరు నాయుడు & శ్రీ బగాది రమణ, ఫ్లాట్ నెం.407, ఎమ్ఎమ్ ప్యారడైజ్, అయ్యప్ప నగర్, మధురవాడ, విశాఖపట్నం - 530048. 3. శ్రీ గుమ్ముడు వీరు నాయుడు, మెస్సర్స్ యూరోమిన్ పెట్రోకెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క డైరెక్టర్, 21/8, గాంధీ వీధి, కొత్తకోట, రావికమతం మండలం, విశాఖపట్నం - 531114. 4. శ్రీ బగాది రమణ, మెస్సర్స్ యూరోమిన్ పెట్రో కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క డైరెక్టర్, 22-73-14, నూకాలమ్మ గుడి, దల్లివానిపాలెం, పెదగంట్యాడ, విశాఖపట్నం - 530044. 5. శ్రీ బగాది మోహనరావు అలియాస్ భగవతి మోహనరావు (హామీదారు), 22-73-14, నూకాలమ్మ గుడి, దల్లివానిపాలెం, పెదగంట్యాడ, విశాఖపట్నం - 530044. డిమాండ్ నోటీసు తేది: 30-11-2023

బకాయి మొత్తం : తేది.29-11-2023 నాటికి రూ.57,23,970.91 పై + తేది.30.11.2023 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.

షెడ్యూలు ఆస్తి వివరములు:

ఐటమ్-1: విశాఖపట్నం జిల్లా, ద్వారకా నగర్ సబ్ రిజిస్ట్రేషన్ మరియు జివిఎమ్‌సి పరిధిలో, మాధవధార గ్రామం, సర్వే నెం.28/2 మరియు సమీప డోర్ నెం.39-19-71/2 వద్ద 300 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలోని పడమరవైపు గల 140 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం యావత్తు ఆస్తి రిజిస్టర్డు గిఫ్ట్ డీడ్ నెం.1052/2007, తేది.30.03.2007 ప్రకారం మోహనరావు గారి పేరున కలదు. **హద్దులు : తూర్పు** : నంబాల లక్ష్మి గారి ఇల్లు, **దక్షిణం** : పి. బేబీ మంగతాయారు గారి ఇల్లు, **పడమర** : ఎ. మంగవేణి గారి ఇల్లు, **ఉత్తరం** : బి. సత్యనారాయణ గారి ఖాళీ స్థలం మరియు గోవిందు గారి ఇల్లు మరియు ఉత్తరం వైపు ఉన్న రోడ్డుకు పోవు 4 అడుగుల వెడల్పు దారి.

ఐటమ్-2: విశాఖపట్నం జిల్లా, ద్వారకా నగర్ సబ్ రిజిస్ట్రేషన్ మరియు జివిఎమ్‌సి పరిధిలో, సర్వే నెం.28/2 మరియు సమీప డోర్ నెం.39-19-71/2 వద్ద 300 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలోని ఉత్తరం నుండి దక్షిణం భాగం (5 అడుగుల దారితో) వైపు గల 20 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం యావత్తు ఆస్తి శ్రీ బగాది మోహనరావు అలియాస్ భగవతి మోహనరావు గారి పేరున కలదు. **హద్దులు: తూర్పు** : నంబాల లక్ష్మి గారి ఇల్లు, **దక్షిణం** : దానం పొందినవారి యొక్క 140 చ॥గ॥లు, **పడమర:** భగవతి గోవిందు మరియు సత్యనారాయణ గార్ల ఆస్తి, **ఉత్తరం** : 30 అడుగుల వెడల్పు రోడ్డు.

రిజర్వు ధర : రూ.63,00,000/-	ధరావత్తు : రూ.6,30,000/-	బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేదీ : 12-03-2025 — సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:06-02-2025 నుండి 11-03-2025 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఐయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.

2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.

గమనిక -1: ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు. కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించటమైనది.

గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

తేది:05-02-2025, ప్రదేశం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



హయ్యర్ పెన్షన్‌కు గ్రీన్ సిగ్నల్!

- సమాచారం ఇచ్చిన పీఎఫ్ అధికారులు
- ఉక్కు ఉద్యోగులు, పెన్షనర్ల హర్షం



ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులు, పెన్షనర్లకు శుభవార్త. రెండేళ్లుగా హయ్యర్ పెన్షన్ కోసం ఎదురు చూస్తున్న వారి నిరీక్షణ ఫలించింది. హయ్యర్ పెన్షన్‌కు లైన్ క్లియర్ చేస్తూ ప్రావిడెంట్ ఫండ్ అధికారులు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దీంతో పెన్షనర్లు, ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమకు మొత్తం వేతనంపై పెన్షన్ చెల్లించాలంటూ 2014లో ఈపీఎస్–95 పెన్షనర్లకు సుప్రీంకోర్టులో కేసు వేశారు. విచారణ తర్వాత 2023లో పూర్తి వేతనంపై పెన్షన్ చెల్లించాలంటూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. దాని ప్రకారం దేశవ్యాప్తంగా హయ్యర్ పెన్షన్ కోసం పీఎఫ్ అధికారులు డిమాండ్ నోటీసులు పంపారు. అందరిలానే స్టీల్‌ప్లాంట్‌కు చెందిన సుమారు 1800 మంది పెన్షనర్లు, ఉద్యోగులకు డిమాండ్ నోటీసులు పంపారు. వీరంతా హయ్యర్ పెన్షన్ కోసం తమ వాటా కింద రూ. 410 కోట్లు చెల్లించారు. ఈలోగా స్టీల్‌ప్లాంట్ ఎగ్జెంప్టెడ్ పీఎఫ్ ట్రస్ట్ హయ్యర్ పెన్షన్ నిబంధనలకు అనుగుణంగా లేవని విజయవాడ జోనల్ ప్రావిడెంట్ అధికారులు అడ్డుపుల్ల వేశారు. వారి నిర్ణయంతో హతాశులైన పెన్షనర్లు, ఉక్కు అధికారుల సంఘం నాయకులు, ఉద్యోగులు వాసా శ్రీనివాసమూర్తి, ద్వారం స్వామి, జె. అప్పలస్వామి, కుమారస్వామి, దుద్దు శ్రీనివాస్, కె.వి.డి. ప్రసాద్ ప్రజాప్రతినిధులతో పాటు కేంద్ర పీఎఫ్ ట్రస్టీలు ఎం. జగదీశ్వరరావు, మల్లేశంను కలిసి తమ గోడు వెల్లబోసుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు కూడా ఈ అంశంపై పీఎఫ్ అధికారులతో మాట్లాడారు. ఎట్టకేలకు బుధవారం విశాఖ రీజనల్ పీఎఫ్ అధికారుల నుంచి సానుకూలంగా సమాచారం అందింది. స్టీల్‌ప్లాంట్ పీఎఫ్ ట్రస్ట్ నిబంధనలు హయ్యర్ పెన్షన్‌కు అనుగుణంగా ఉన్నాయని తెలిపారు. దీంతో హయ్యర్ పెన్షన్‌కు మార్గం సుగమమైంది. ఈనెలాఖరుకు ఇప్పటికే నగదు చెల్లించిన వారికి హయ్యర్ పెన్షన్ ప్రారంభం అయ్యే అవకాశం ఉందని ఉక్కు అధికారులు భావిస్తున్నారు.

నేడు మాజీ ఉపరాష్ట్రపతి రాక

మహారాణిపేట : భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు హైదరాబాద్ నుంచి గురువారం ఉదయం 8.15 గంటలకు విశాఖ విమానాశ్రయానికి చేరుకుంటారు. రాత్రి కిర్లంపూడి లే అవుట్‌లోని ఇంద్రప్రస్థ అపార్టుమెంట్ లో బస చేస్తారు. 7వ తేదీన ఉదయం 10.20 గంటలకు ఏయూ కాన్వొకేషన్ సెంటర్‌లో జరిగే ఒక ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొంటారు. 8వ తేదీన విజయనగరం జిల్లా కొత్తవలస మండలం చింతలపాలెంలో గురుదేవ చారిటబుల్ ట్రస్టు 26వ వార్షికోత్సవంలో పాల్గొంటారు. అనంతరం ప్రహ్లాదపురంలోని బాలాజీ పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవానికి హాజరవుతారు. 9న రుషికొండలో జరగనున్న ఓ కార్యక్రమంలో పాల్గొంటా రు. 10వ తేదీన ఉదయం 8 గంటలకు విమానంలో హైదరాబాద్ బయలుదేరుతారు.

ఫైనల్స్‌కు ఏపీ బీచ్ వాలీబాల్

విశాఖ స్పోర్ట్స్: 38వ జాతీయ క్రీడల్లో ఏపీ మెన్ బీచ్ వాలీబాల్ జట్టు ఫైనల్‌కు చేరుకుంది. ఉత్తరాఖండ్‌లో జరుగుతున్న ఈ పోటీల్లో భాగంగా బుధవారం జరిగిన మ్యాచ్‌లో ఏపీ ఆటగాళ్లు మణికంఠ, సాయి జోడి తెలంగాణ జోడిపై తొలి సెట్‌ను గెలుచుకోగా రెండో సెట్‌ను కోల్పోయింది. మ్యాచ్ డిసైడింగ్ సెట్‌లో విజయంతో ఫైనల్స్‌కు చేరింది. టుకు కోచ్‌గా విశాఖ వాలీబాల్ సీనియర్ ఆటగాడు కె.ఆర్.కుమార్ వ్యవహరిస్తున్నాడు.

ఇవేం పనులు.?

- ఏయూ జర్నలిజం విభాగం అధికారులకు వీసీ, రిజిస్ట్రార్ మందలింపు
- ఎన్నికల కోడ్ ఉండగా కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం
- శిలాఫలకం వల్ల తలెత్తిన ప్రొటోకాల్ వివాదం



కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించిన ప్రిన్సిపాల్ నరసింహారావు



ఏర్పాటు చేసిన శిలాఫలం(పైన) తొలగించిన తర్వాత ఇలా..(కింద)

విశాఖ విద్య: ఆంధ్రా యూనివర్సిటీ జర్నలిజం విభాగంలో బుధవారం జరిగిన కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభోత్సవం వివాదానికి దారి తీసింది. వర్సిటీలోని కొంతమంది అధికారుల అత్యుత్సాహంతో ప్రొటోకాల్ రగడ రాజుకుంది. యూనివర్సిటీకి అధిపతిగా ఉన్న ఉపకులపతి జి.శశిభూషణరావు, రిజిస్ట్రార్ ధనుంజయరావు పేరు లేకుండానే జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ విభాగం వద్ద శిలాఫలం ఏర్పాటు చేశారు. మరోవైపు ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పటికీ అట్టహాసంగా కాలేజీ ప్రిన్సిపాల్ నరసింహారావుతో ప్రారంభోత్సవం చేయించిన విభాగం అధికారుల వ్యవహారం ప్రస్తుతం వర్సిటీలో హాట్‌టాపిక్‌గా మారింది. ఈ విషయం వీసీ, రిజిస్ట్రార్ దృష్టికి రావడంతో.. వారు సంబంధిత విభాగం అధికారులపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పుడు ఇవేం పనులని మందలించి.. వెంటనే శిలాఫలకం తొలగించాలని ఆదేశించారు. దీంతో అప్పటికప్పుడు ఆ శిలాఫలకాన్ని తొలగించారు.

దాతకు తప్పని పరాభవం

ఏయూ శతాబ్ది ఉత్సవాలు ముంచుకొస్తున్నాయి. వందేళ్ల పండగకు పూర్వ విద్యార్థులు, దాతలను పెద్ద ఎత్తున ఆహ్వానించి, వర్సిటీ అభివృద్ధిలో భాగస్వాములను చేసేలా పక్కా ప్రణాళికలు సిద్ధం చేయాలి. కానీ వర్సిటీలో ఇందుకు విరుద్ధమైన పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. వర్సిటీ జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ విభాగం విద్యార్థుల సౌకర్యార్థం కంప్యూటర్ ల్యాబ్ ఆధునికీకరణకు ఎంతో ఉదార స్వభావంతో ఓ దాత నిధులు ఇచ్చారు. అలాంటి దాతలను మరింత మందిని ప్రోత్సహించేలా వర్సిటీ అధికారులు తగు రీతిన గౌరవించాల్సి ఉంది. కానీ ప్రారంభోత్సవ వేళ ప్రొటోకాల్ వివాదం తలెత్తడం, తన కళ్ల ముందే శిలాఫలకం తొలగించడం తదితర పరిణామాలతో నిధులు ఇచ్చిన దాత అవాక్కయ్యారు.

నిబంధనలు పట్టవా?

ఏయూతో ఉన్న అనుబంధంతో పూర్వ విద్యార్థులు, పారిశ్రామిక వేత్తలు, పలువురు దాతలు తోచిన రీతిన వర్సిటీకి సాయం అందిస్తుంటారు. వారి సాయంతో చేపట్టే పనులు, వారి పేరుతో వర్సిటీలో శాశ్వతంగా ఉండే శిలాఫలకాలను ఏర్పాటు చేసేటప్పుడు వైస్ చాన్సలర్, రిజిస్ట్రార్, అదే విధంగా పాలక మండలి ఆమోదం ఉండాలి. కానీ జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ విభాగంలో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటుకు సంబంధించి వీసీ, రిజిస్ట్రార్‌లకు కనీస సమాచారం లేకుండానే శిలాఫలకం ఏర్పాటు చేయడం గమనార్హం.

వర్సిటీ విభాగాల్లో ఇష్టారాజ్యం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏయూలో రాజకీయాలు జోరందుకున్నాయి. వర్సిటీలోని కొన్ని విభాగాల అధికారులు, సిబ్బంది విద్యార్థులకు పాఠాలు చెప్పడం మానేసి, తమ ప్రాబల్యాన్ని పెంచుకునేందుకు పావులు కదుపుతున్నారు. యూనివర్సిటీ వైస్ చాన్సలర్‌గా స్థానికుడినే నియమించాలని ఇటీవల కాలంలో ఆచార్యులే నిరసనలు చేపట్టడం గమనార్హం. వైస్ చాన్సలర్‌గా ఐఐటీకి చెందని వారిని నియమిస్తారని దాదాపు తేలడంతో.. ప్రస్తుత వర్సిటీ అధికారులు పాలనపై పూర్తి స్థాయిలో దృష్టి సారించడం లేదు. ఫలితంగా విభాగాల్లో ఆచార్యులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో విద్యార్థుల చదువులు తిరోగమనంలో ఉన్నాయి.

శిలాఫలకం తొలగించమని ఆదేశించాం

కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు మంచిదే. కానీ శిలాఫలకం ఏర్పాటు చేస్తామని జర్నలిజం విభాగం నుంచి మాకెలాంటి సమాచారం లేదు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రారంభోత్సవం కూడా చేయకూడదు. అందుకే శిలాఫలకాన్ని తొలగించమని ఆదేశించాం. ఇలాంటి ఘటనలు జరగకుండా విభాగాధికారులకు తగు ఆదేశాలు జారీ చేస్తాం.

–ఆచార్య ధనుంజయరావు, రిజిస్ట్రార్

పేదలకు ఒరిగేదేమీ లేదు

- ఇది ప్రజా వ్యతిరేక బడ్జెట్
- అఖిల పక్ష కార్మిక సంఘాల నిరసన



బడ్జెట్ పత్రాలను దహనం చేస్తున్న అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు

సీతమ్మధార: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని, దీనిని అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకించాలని అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. కార్మికులకు నష్టం చేకూర్చే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, సీఎఫ్‌టీయూఐ, ఏపీఎఫ్టీయూ తదితర సంఘాల నాయకులు ఆర్.కె.ఎస్.వి.కుమార్, జి.ఎస్.జె.అచ్యుతరావు, బి.నాగభూషణం, ఎస్.కనకారావు, దేవా మాట్లాడారు. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మకానికి పెట్టిందన్నారు. ఇటీవల కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా కార్పొరేట్ అనుకూల బడ్జెట్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యా వైద్య రంగాలను పూర్తిగా విస్మరించారన్నారు. మోదీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా మార్చి కార్మికులను బానిసలుగా చేస్తోందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు తక్కువ లేకుండా చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్నం భోజనం పథకం కార్మికులు, వీవోఏ, ఆర్పీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. లేబర్ కోడ్స్ రద్దు చేయకపోతే భవిష్యత్తులో దేశవ్యాప్త సమ్మె, బంద్ నిర్వహించడానికి కార్మిక వర్గం సిద్ధంగా ఉందని హెచ్చరించారు. ముందుగా జీవీఎంసీ గాంధీ విగ్రహం నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ ఫ్లై ఓవర్ వరకు ప్రదర్శనగా వెళ్లి, తిరిగి జీవీఎంసీ వద్దకు చేరుకున్నారు. అనంతరం లేబర్ కోడ్స్, కేంద్ర బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. నాయకులు పి.వెంకట్ రెడ్డి, పి.మణి, ఎం.సుబ్బారావు, పి.వెంకట్రావు, రాజు, నూకరాజు, మన్మథరావు, సత్యనారాయణ, వెంకట్రావు, నీరుకొండ రామచంద్రరావు, ఈశ్వరరావు, బాబూరావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా క్లయింటు అయిన కోరాడ వెంకటేష్, జి.పి.ఎ. హోల్డర్, వైడ్ డాక్యుమెంట్ నెం. 6/2024, తేది. 12.03.2024, తల్లి కోరాడ అప్పలకొండ, పెందుర్తి వారు ఇచ్చిన భోగట్టాపై ఈ ప్రకటన జారీ చేయడమైనది.

విశాఖపట్నం జిల్లా చిన్నముషిడివాడ గ్రామం, పెందుర్తి మండలం సర్వే నెంబరు, 179/2, పట్టా నెంబరు 589కి చెందిన య. 25.95 సెంట్లు జిరాయతీ భూమి సెటిల్‌మెంట్ ఫెయిర్ అడంగల్ (ఎస్.ఎఫ్.ఎ.) ప్రకారం రూత్ పాల్ గార్కి చెందినదనియు, వారి జీవితకాలంలో వారు వ్రాసిన రిజిష్టర్ గిఫ్ట్ డీడ్ నెం. 368/1963 ప్రకారం, వారి తదనంతరం కుమారి రిభా జోన్స్‌పాల్ గార్కి దఖలుపడి, 1(బి). (ఆర్.ఓ.ఆర్.) ప్రకారం పేటీ అమిర్న ఉన్నది. సదరు భూమిపై రవితేజ కన్‌స్ట్రక్షన్స్ వారు ఉడా (ప్రస్తుతం వి.ఎమ్.ఆర్.డి.ఎ.గా పిలవబడుతున్న) వార్కి రెవెన్యూ రికార్డ్ ఫ్యాబ్రికేట్ చేసిన డాక్యుమెంట్స్, సర్వే నెంబరు 179/2బి బదులుగా 179/2ఎ మరియు పట్టా నెం. 589కి బదులుగా 589/ఎ గా మార్చి తెచ్చిన డాక్యుమెంట్లు దఖలు పర్చి ప్రొసీడింగ్స్ 801/2000-12ఎ ద్వారా ఎల్.పి. నెం. 30/2004గా పొందిన కండీషనల్ ఎప్రూవల్ చెల్లదనియు, నాగమల్లి నగర్ అను పేరుతో పిలవబడుతున్న లేఅవుట్ మోసపూరితమైనదనియు, సదరు ప్లాట్లు కొనుగోలు చేసినవారు మోసపోవుదురనియు తెలియజేయడమైనది. ఇప్పటికే కొనుగోలు చేసినవారు ప్లాట్లు ఖాళీ చేయవలసినదిగా తెలియజేయడమైనది.

సదరు ఎప్రూవల్‌కి సంబంధించిన డాక్యుమెంట్లు (1) వీలునామా నెం. 4/1960. (2) సేల్ డీడ్ నెం. 3546/1968 మరియు (3) డాక్యుమెంట్ నెంబరు. 877/1978 ప్రామాణికమైనవి కావనియు, వాటిని పరిశీలించిన యెడల సదరు వీలునామా 4/1960 విశాఖపట్నం, సోల్జర్ పేటకి చెందిన గ్రిఫిన్ స్ట్రీట్‌లోని ఆస్తికి చెందినదని తెలియుచున్నది. సదరు డాక్యుమెంట్లు ప్రామాణికమైనవి కావనియు, వీటికి టైటిల్ లేదనియు ఓ.ఎస్.నెం. 14/1960 మరియు ఎ.ఎస్.నెం. 320/1996 ద్వారా తీర్పు చెప్పడమైనది.

ఇదేకాకుండా సదరు రవితేజా కన్‌స్ట్రక్షన్స్ వారు రెవెన్యూ డివిజనల్ ఆఫీసరు (ఆర్.డి.ఓ.) ద్వారా జారీచేయబడిన ప్రొసీడింగ్స్ ఆర్.సి. నెం. 2405/99-ఇ, తేది. 10.12.1999 మరియు జాయింట్ కలెక్టరు ద్వారా జారీ చేయబడిన ప్రొసీడింగ్స్ ఆర్.సి. నెం. 1499/2000 డి–2, తేది. 05.07.2000 చెల్లనేరవనియు హానరబుల్ హైకోర్టు డివిజన్ బెంచ్ వారు, అమరావతి, డబ్ల్యు.పి.నెం. 11503/2001, తేది. 23.02.2024 ద్వారా సదరు ప్రొసీడింగ్స్ క్వాష్ చేయబడినవి. సదరు డబ్ల్యు.పి.నెం. 11503/2001లోని తీర్పు ప్రకారం సదరాస్తికి రెస్పాండెంట్-9 కోరాడ అప్పలకొండ మరియు రెస్పాండెంట్-15 సుశీల ప్రియలు మాత్రమే హక్కుదారులు. సదరాస్తికి సంబంధించిన పూర్తి సమాచారం కొరకు కోరాడ వెంకటేష్, కాంటాక్ట్ నెం. 9966960279, 9346653323 గార్ని సంప్రదించగలరు.

సదరు ఎల్.పి. నెం. 30/2004 క్యాన్సిలేషన్‌పై హానరబుల్ హైకోర్టు, అమరావతిలో డబ్ల్యు.పి. నెం. 13073గా పెండింగులో ఉన్నది. కావున సదరు భూమిపై ఎట్టి కట్టడములుగాని, ప్లాట్ల రిజిస్ట్రేషన్లు గాని జరిగిన యెడల దానికి వి.ఎమ్.ఆర్.డి.ఎ., జి.వి.ఎం.సి. మరియు ఆక్రమణలో ఉన్న వారు బాధ్యులగుదురు.

విశాఖపట్నం
తేది: 05.02.2025

ఎస్. రవిశేఖర్, సెల్: 9059542508
పి.అజయ్ కుమార్, సెల్: 9441021625
అడ్వకేట్స్

పరీక్ష కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించండి



డీఈవోతో సమీక్షిస్తున్న డాక్టర్ సీతారాం

విశాఖ విద్య: పదో తరగతి వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం సూచించారు. డీఈవో కార్యాలయంలో జిల్లా విద్యాశాఖాధికారులతో బుధవారం భేటీ అయ్యారు. జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.ప్రేమ్ కుమార్, ఉప విద్యాశాఖాధికారి అంబటి సోమేశ్వరరావు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఈవో ఎస్.ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 106 ప్రభుత్వ, 448 ప్రైవేటు పాఠశాలల నుంచి 28,515 మంది విద్యార్థులు మార్చిలో జరిగే వార్షిక పరీక్షలకు హాజరవుతున్నట్లు చెప్పారు. సీతారాం మాట్లాడుతూ కేంద్రాల్లో సౌకర్యాలతో పాటు విద్యార్థుల రవాణా, వైద్యం, తదితర ఏర్పాట్లు చేయాలన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో పరీక్షలను విజయవంతంగా పూర్తి చేసేలా చొరవ తీసుకోవాలన్నారు.

సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు

- 'మన విశాఖపట్నం', 'వైజాగ్ విశాఖపట్నం' ఇన్‌స్టా పేజీలపై వ్యాపారవేత్త ఫిర్యాదు
- కేసు నమోదు చేసిన సైబర్ క్రైం పోలీసులు

అల్లిపురం: విజయవాడకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్తపై వ్యక్తిగతంగా, అతని వ్యాపారంపై సోషల్ మీడియా వేదికగా చెడుగా ప్రచారం చేస్తున్న వ్యక్తులపై నగర సైబర్ క్రైం పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసుకు సంబంధించి నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి బుధవారం ఓ ప్రకటనలో వివరాలు వెల్లడించారు. విజయవాడకు చెందిన సి.కార్తీక్‌కు సంబంధించి ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో వ్యాపారాలు ఉన్నాయి. అతని వ్యాపారాన్ని దెబ్బతీయడానికి 'మన విశాఖపట్నం', 'వైజాగ్ విశాఖపట్నం' అనే ఇన్‌స్టా గ్రామ్ పేజీలతో పాటు వాట్సాప్, యూట్యూబ్‌లో పరుచూరి యశ్వంత్ కుమార్, అతని అనుచరులు ఫొటోలు మార్ఫింగ్ చేసి అసభ్యకర పోస్టులు పెడుతున్నారు. కార్తీక్‌పై వ్యక్తిగతంగానూ, వ్యాపారంపై దుష్ప్రచారం చేసి బ్లాక్ మెయిల్‌కు పాల్పడుతున్నారు. యశ్వంత్‌కుమార్‌తో పాటు అతని అనుచరులు చైతన్య కోసూరి, బొల్లా ఎస్ఎస్‌వీ కృష్ణారావు, గిరిమోహన్, పరుచూరి శివకుమార్, దేవరపల్లి హనుమంతరావు, గండిబోయిన చైతన్యవర్మ, సాయి ప్రసాద్, నరేష్, కుర్రి రాజు, మేల్ రాజేంద్రరెడ్డి, ఉంగరపు సాయికుమార్‌లపై వ్యాపారవేత్త విజయవాడ అజిత్‌సింగ్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా నగర సైబర్ క్రైం పోలీసులు యశ్వంత్‌కుమార్ తదితరులపై సెక్షన్ 351(2), రెడ్ విత్ 3(5) ఆఫ్ బీఎన్ఎస్ యాక్ట్ అండ్ సెక్షన్ 66సి ఆఫ్ ఐటీ యాక్ట్–2008 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీపీ వెల్లడించారు.



ఆట.. చేపల వేట..



ఇటీవల ముందుకొచ్చిన సముద్రం.. ఇప్పుడు 50 మీటర్లకు పైగా వెనక్కి వెళ్లింది. ఒడ్డున రాళ్లు బయటపడ్డాయి. దీంతో పెద జాలరిపేటలో కొందరు చిన్నారులు రాళ్ల మధ్య ఉన్న నీటిలో చేపల పట్టేందుకు సిద్ధమయ్యారు. కవర్లు, క్లాత్‌లతో చిన్న చిన్న చేపలను పడుతూ ఆహ్లాదకరంగా గడిపారు.

– ఫొటోలు: సాక్షి ఫొటోగ్రాఫర్, విశాఖపట్నం

కాఫీ కొనుగోలు ధరల సవరణ

మహారాణిపేట: గిరిజనుల వద్ద నుంచి సేకరిస్తున్న కాఫీ కొనుగోలు ధరలను గిరిజన సహకార సంస్థ (జీసీసీ) సవరించింది. పెరిగిన అంతర్జాతీయ కాఫీ ధరలు, గిరిజన కాఫీ రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని కాఫీ అరబికా పార్చ్‌మెంట్ రకం, అరబికా చెర్రీ రకం ధరలను జీసీసీ పెంచింది. 2024–25 కాఫీ సీజన్‌కు సవరించిన ధరలకు అనుగుణంగా మిగిలిన మొత్తాన్ని నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాలకు బదిలీ చేస్తామని జీసీసీ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కల్పనా కుమారి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. కాఫీ కొనుగోలుకు సంబంధించిన ఫిర్యాదుల కోసం జీసీసీ కార్యాలయంలో 70130 70990 నంబర్ అందుబాటులో ఉంటుందన్నారు. అరబికా పార్చ్‌మెంట్ రకానికి ప్రస్తుతం ఉన్న రూ.350 నుంచి రూ.400కు, అరబికా చెర్రీ రకానికి ప్రస్తుతం ఉన్న ధర రూ. 230 నుంచి రూ.250కు పెంచామన్నారు. చింతపల్లి, జి.కె.వీధి ఇతర ప్రాంతాల్లో ఉన్న ఆర్గానిక్ సర్టిఫికేషన్ కలిగిన గ్రామాల నుంచి కొనుగోలు చేసిన కాఫీ ధరలను అధికంగా పెంచినట్టు ఆమె చెప్పారు. ఈ ధరల గురించి పాడేరు ఏజెన్సీలోని గిరిజన కాఫీ రైతులందరికీ తెలియజేయాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రకటించిన కాఫీ ధరల కంటే తక్కువ ధరకు విక్రయించి నష్టపోవద్దని రైతులకు సూచించారు. పలు మండలాల్లో 2,600 మంది కాఫీ రైతులకు చెందిన 2258.55 హెక్టార్లలో కాఫీ, మిరియాల పంటలకు ఆర్గానిక్ సర్టిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేశామన్నారు.

విదేశాల్లో ఉద్యోగాల పేరిట టోకరా

- ఒక్కొక్కరి నుంచి రూ.6 లక్షలు వసూలు
- ఓవర్సీస్ కెరియర్ కన్సల్టెన్సీ నిర్వాకం
- బాధితుల ఫిర్యాదుతో ఎంవీపీ పోలీసులు కేసు నమోదు

ఎంవీపీకాలనీ: విదేశాల్లో ఉద్యోగాల పేరిట పెద్ద ఎత్తున యువతను మోసం చేసిన మరో సంస్థ నిర్వాకం బట్టబయలైంది. ఉద్యోగాల కోసం ఆశగా యూరప్ వెళ్లి అనేక ఇబ్బందులను చవిచూసిన యువకులు అతికష్టంపై విశాఖ చేరుకుని ఎంవీపీ పోలీసులను ఆశ్రయించారు. వివరాలు ఇలా ఉన్నాయి. సత్యం కూడలి జయభేరి ఆటోమోబైల్స్ దరి ఓవర్సీస్ కెరియర్ కన్సల్టెన్సీ సంస్థ విదేశాల్లో ఉద్యోగాల పేరిట యువతకు గేలం వేసింది. యూరోపియన్ దేశాల్లో వేర్ హౌస్ సూపర్‌వైజర్లు, స్టోర్ కీపర్ ఉద్యోగాలు ఉన్నాయని, వాటి కోసం ఆసక్తిగల అభ్యర్థులు తమను సంప్రదించాలని పై సంస్థ 2023 అక్టోబర్‌లో భారీ పేపర్ ప్రకటన ఇచ్చింది. ఈ ప్రకటన చూసిన అనేక మంది యువత సంస్థ కార్యాలయాన్ని సంప్రదించారు. ఆయా ఉద్యోగాలు పొందేందుకు రూ.6 లక్షలు చెల్లించాలని సూచించింది. రూ.1.50 లక్షల జీతం, భోజనంతో పాటు వసతి ఉచితమని నమ్మబలికింది. పలువురు యువకుల నుంచి రూ.6 లక్షలు చొప్పున సంస్థ నిర్వాహకులు పేపకాయల విజయకుమార్, మోసిన్ షేక్ అహ్మద్, నుజత్ భారతి, రఘుమయి వసూలు చేశారు. అలా నగదు చెల్లించిన వారిని నకిలీ వీసాలతో పాటు పలు పత్రాలు అందజేసి యూరప్‌లోని మొంటెనెగ్రోతో పాటు పలు ప్రాంతాలకు పంపించారు.

తీరా అక్కడికి వెళ్లాక నకిలీ పత్రాలతో వచ్చారంటూ ఆయా యూరప్ సంస్థలు వీరికి గడ్డికోయడం, పశువులు సాకడం వంటి పనులు అప్పగించి ఇబ్బందులకు గురిచేశారు. నెలకు రూ.30 వేలకు మించి ఇవ్వమంటూ వేధింపులకు పాల్పడ్డారు. దీంతో మోసపోయామని గ్రహించిన అనేక మంది బాధితులు ఎన్నో వ్యయప్రయాసలకోర్చి ఇటీవల విశాఖ చేరుకున్నారు. అనంతరం తమను మోసం చేసిన ఓవర్సీస్ కెరియర్ కన్సల్టెన్సీ కార్యాలయానికి వెళ్లి సంస్థ ప్రతినిధులను నిలదీశారు. వారి నుంచి తగిన స్పందన లభించకపోవడంతో బాధితులు ఎంవీపీ పోలీసులను ఆశ్రయించారు. వారి మోసపోయిన అంశంతో పాటు యూరప్‌లో కష్టాలు పడ్డ ఘటనలను ఎంవీపీ సీఐ మురళీకి వివరించారు. పాత డెయిరీఫారం, ఎస్ఐజీ నగర్ ప్రాంతానికి చెందిన బాధితుడు పైలా వెంకటరావు ఫిర్యాదు మేరకు ఈ ఘటనపై ఎంవీపీ పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ మురళీ ఆధ్వర్యంలో దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

వెట్టిచాకిరి నిర్మూలిద్దాం



మాట్లాడుతున్న సునీల్‌కుమార్

సీతమ్మధార: తమలా మరెవరూ వెట్టి చాకిరి ఉచ్చులో పడొద్దని.. వెట్టి చాకిరి నుంచి విముక్తులైన కార్మికులు(బాండెడ్ లేబర్) కోరారు. బాలయ్యశాస్త్రి లేఅవుట్ దరి ఓ హోటల్‌లో బుధవారం జీవన్ జ్వాల సంస్థ ఆధ్వర్యంలో జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. వెట్టి చాకిరి కారణంగా పడిన కష్టాలు, బాధలు, విముక్తులయ్యాక పొందిన స్వేచ్ఛ, శ్రమ దోపిడీ నుంచి బయటపడి తర్వాత తమ సాధికారిత ప్రయాణం గురించి వివరించారు. జీవన్ జ్వాల ప్రతినిధులు మాట్లాడుతూ కార్మికులు స్వేచ్ఛగా జీవించే హక్కు అవకాశాలను పొందడం, అణచివేతను వారసత్వంగా పొందకుండా చూసుకోవడంతో పాటు ఒకసారి వెట్టి చాకిరి నుంచి బయట పడిన తర్వాత తిరిగి ఆ చట్రంలోకి వెళ్లకుండా చూస్తున్నట్లు చెప్పారు. వెట్టి చాకిరిని నిషేధించినప్పటికీ రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో ఈ వ్యవస్థ కొనసాగుతూనే ఉందన్నారు. పేదలు, అణగారిన వర్గాలు వెట్టి చాకిరిలోకి వెళ్లకుండా, బాధితులు పునరావాసం పొందడంలో సాయం చేస్తున్నట్లు తెలిపారు. ప్రకాశం జిల్లాకు చెందిన సార్డ్స్ స్వచ్ఛంద సంస్థ రిసోర్స్ పర్సన్ సునీల్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి జిల్లాలో నోడల్ ఏజెన్సీలు ఏర్పాటు చేయాలని కోరారు. 1976లో వెట్టిచాకిరి నిర్మూలన చట్టం చేసినా.. అవగాహన లేమి కారణంగా అమలు కావడం లేదన్నారు. బాల కార్మిక, వలస కార్మిక చట్టాలు వేర్వేరని ఆయన స్పష్టం చేశారు. ఫిబ్రవరి 9న వెట్టి చాకిరి నిర్మూలన దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

రూ.20 వేల అప్పు కోసం..



పుత్తూరు ప్రాంతానికి చెందిన నేను.. నాన్న చేసిన అప్పు తీర్చడం కోసం వెట్టి చాకిరి చేయాల్సి వచ్చింది. ప్రభుత్వ సాయంతో బయటపడ్డాను. కేవలం రూ.20 వేలు అప్పు తీసుకోగా బెంగళూరులోని ఇటుక బట్టీలో ఏడుగురు కుటుంబ సభ్యులతో కలిసి పని చేయాల్సి వచ్చింది. పనిచేయకపోతే కొట్టేవారు. హింసించారు. రెండేళ్ల పాటు పనిచేసి విముక్తి పొందాను. –తీస్ మోయి

కొవ్వొత్తిలా కరిగిపోయాను



చిన్న వయసులోనే పెళ్లి చేసుకుని కొవ్వొత్తిలా కరిగిపోయాను. 13 కుటుంబాలకు చెందిన 48 మంది అనంతపురం జిల్లా కదిరిలో వెట్టి చాకిరికి కుదరాల్సి వచ్చింది. రాళ్లు కొట్టే పనిలో కుదిరి వేధింపులకు గురయ్యాను. పలువురి సాయంతో బయటపడి ఆ తర్వాత హైదరాబాద్‌లోని ఓ హాస్టల్‌కు వచ్చేశాను. నాలా మరెవరూ వెట్టి చాకిరికి గురికాకూడదు. – జ్యోతి

అవగాహన పొందాలి



తమిళనాడులోని అయినంబాకం వద్ద తొలుత నా అత్త పనిలో చేరగా, ఆ తర్వాత భార్యతో కలిసి నేనూ పనికి వెళ్లాను. రైస్‌మిల్లులో పని చేస్తూ మధ్యలో బయటకొచ్చాననే కోపంతో నా సోదరి, ఆమె బిడ్డను చంపేశారు. వడ్డీకి డబ్బు తీసుకోవడంతో రేణిగుంట రైస్ మిల్లులో పురుగుల అన్నం పెట్టడమే కాకుండా చిత్రహింసలు పెట్టారు. జీవన్ జ్వాల సాయంతో కూపం నుంచి బయటపడ్డాను. –అజిత్

'జీవీఎంసీలో రూల్ ఆఫ్ రిజర్వేషన్‌కు తూట్లు'

దాబాగార్డెన్స్: జీవీఎంసీలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు కావడం లేదని సీనియర్ న్యాయవాది పాకా సత్యనారాయణ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. జీవీఎంసీ 8 జోన్లకు సంబంధించి 8 మంది స్టాండింగ్ కౌన్సిల్ నియామకానికి గత డిసెంబర్ 21న అధికారులు నోటిఫికేషన్ విడుదల చేశారని, ఆ నోటిఫికేషన్ ఓసీ ఉమెన్‌కు కూడా రిజర్వేషన్ చూపించాలన్నారు. గతంలో ఎకనామికల్లీ వీకర్ సెక్షన్‌కు సంబంధించి నియామకాలు చేయలేదన్నారు.కానీ ఇప్పుడు చూపించారని, 7 పోస్టులు దాటితే ఎస్సీలకు ప్రాధాన్యమివ్వాలన్నారు. కానీ ఈ నోటిఫికేషన్‌లో అలా చూపించలేదన్నారు. ఈ విషయాన్ని గత డిసెంబర్ 30న అప్పటి జీవీఎంసీ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లానని, కానీ అధికారులు పట్టించుకోలేదన్నారు. ఈ నోటిఫికేషన్‌లో ఎటువంటి మార్పు లేకపోవడంతో హైకోర్టును ఆశ్రయించానని, ఈ నెల 12న కౌంటర్ దాఖలు చేయాలని జీవీఎంసీ అధికారులను కోర్టు ఆదేశించినట్లు చెప్పారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల ప్రకారం దళితులకు 14 శాతం, మహిళలకు 33 శాతం రిజర్వేషన్ వర్తించాలన్నారు. కానీ జీవీఎంసీలో అలా జరగడం లేదన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే జీవీఎంసీ తీరుపై మాట్లాడతానని చెప్పారు. వీఎంఆర్డీఏ స్టాండింగ్ కౌన్సిల్ నియామకంలో జరిగిన అవకతవకలపై ప్రస్తుతం చర్చ జరుగుతోందన్నారు.

నులి పురుగుల నివారణే ధ్యేయం



పోస్టర్‌ను విడుదల చేస్తున్న కలెక్టర్ హరేందిర ప్రసాద్, డీఎంహెచ్‌వో జగదీశ్వరరావు

మహారాణిపేట: పిల్లల ఆరోగ్యంపై దుష్ప్రభావం చూపే నులి పురుగుల నిర్మూలనకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ ఎం.ఎన్.హరేందిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. 10న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా జిల్లాలో చేపట్టాల్సిన చర్యలపై కలెక్టరేట్‌లో బుధవారం ఆయన ఆయా విభాగాల అధికారులతో సమీక్ష చేశారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లోని 1–19 ఏళ్ల పిల్లలు, విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను ఉచితంగా అందజేయాలని కలెక్టర్ సూచించారు. ఒకటి నుంచి రెండేళ్ల వయసు ఉన్న పిల్లలకు సగం మాత్రను నీటిలో కరిగించి తాగించాలని, 2 నుంచి 3 ఏళ్ల పిల్లలకు పూర్తి మాత్రను నీటిలో కరిగించి ఇవ్వాలన్నారు. 3 నుంచి 19 ఏళ్ల వయసు గల వారు పూర్తి మాత్రను చప్పరించి తీసుకోవాలన్నారు. మధ్యాహ్న భోజనం చేసిన అరగంట తర్వాత మాత్రలు వేయాలని స్పష్టం చేశారు. ఈ మాత్రను చప్పరించడం వల్ల ఎటువంటి దుష్పరిమాణాలు ఉండవని డీఎంహెచ్‌వో పి.జగదీశ్వరరావు తెలిపారు. ఈ నెల 10వ తేదీన మాత్రను వేసుకోకపోతే.. తిరిగి 17న అందజేస్తామన్నారు. అనంతరం ఈ కార్యక్రమ పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ప్రోగ్రాం కో–ఆర్డినేటర్ డాక్టర్ హారిక, కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.శివానంద, జీవీఎంసీ అదనపు కమిషనర్ వర్మ, కార్మిక శాఖ ఉప కమిషనర్ సునీత తదితరులు పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, RAPETI LAXMI NARAYAN, S/o. Rapeti Kanaka Rao, Previously called RAPATI NARAYAN LAXMI, Resident of D.No. 58-25-32/2, Gavara Veedhi, Near Reddy Ramalayam, Buchirajupalem, Gopalapatnam, Visakhapatnam - 530027. Now Changed my Name from RAPATI NARAYAN LAXMI to RAPETI LAXMI NARAYAN. Hence forth I will be called as RAPETI LAXMI NARAYAN for all purpose.

CHANGE OF NAME
I, RAPETI VENKATESWARAMMA, W/o. Rapeti Kanaka Rao Previously called VENKATESWARI RAPATI, Resident of D.No. 58-25-32/2, Gavara Veedhi, Near Reddy Ramalayam, Buchirajupalem, Gopalapatnam, Visakhapatnam - 530027. Now Changed my Name from VENKATESWARI RAPATI to RAPETI VENKATESWARAMMA. Hence forth I will be called as RAPETI VENKATESWARAMMA for all purpose.

Real Estate

WANTED LAND
MNC Company requires 10 to 100 acres of land in and around 60 KM radius of Vizag.AP.. Cont.. ✆ : 81794 77588 [R-951]

Wanted

Wanted 4th Std English & EVS teacher (EM) 8:45am to 4:45pm. WONWORLD SCHOOL, 4-4-7, Lawsonsbay Colony, Pedawaltair, VSP. Ph: 9848 237187, 82351 23123. [V- 13307]

హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్‌లో వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి భోజనం జీ: 18K. Ph: 9640258899, 9640468899 [HA-1397]

Services

GOLD LOANS
లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 13197]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి క్లాసిఫైడ్స్ లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.

మురళీనగర్, మాధవధార	: 90101 33346
NAD, కంచరపాలెం	: 90108 10033
గోపాలపట్నం, పెందుర్తి	: 70759 89701
సీతమ్మధార, ద్వారకానగర్	: 90100 55116
దాబాగార్డెన్స్, జగదాంబ / MVP కోలనీ, మద్దిలపాలెం	90101 96663
రాజువాక	: 97059 33394

విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా
నాలుగు లైన్లు రూ.475/-
అదనపు లైను రూ.100/-
+ 5% జి.ఎస్.టి. అదనం